# ఆపదలో రాంబాబు




**'సుమధురిమ'**

**నే**ను బద్ధకంగా లేవలేక లేవలేక లేచాను. లేస్తూనే పక్క మంచం మీద దృష్టి సారించాను. రాంబాబు ముసుగు తన్ని పడుకుని ఉన్నాడు. 'అరే! ఈ వేళ పరీక్ష పెట్టుకుని సెలవు రోజుల్లోలా ఇంకా పడుకొనే ఉన్నాడే' అనుకొంటూ వాణ్ణి పట్టుకొని బలంగా కుదిపాను. ఉహూఁ లేవలేదు. కానీ, కళ్ళు తెరిచాడు, ధ్యానం చెడిన ఋషిలా.

"ఈ వేళ పరీక్షని గుర్తులేదా" అన్నాను వాడిని కూర్చోబెట్టే ప్రయత్నం చేస్తూ.

కూర్చున్నవాడు కూర్చున్నట్టే గభీ మని మళ్ళీ మంచం మీద పడ్డాడు. "నో! మూడ్ లేదురా. ఈ సారి పోను" అన్నాడు నిశ్చలంగా. నేను విస్మయంగా వాడివేపు చూశాను. మెడిసిన్ మూడవ సంవత్సరం నాలుగేళ్ళుగా చదువుతున్నాడు. ఈ సారి కూడా పరీక్షకు పోకపోతే వీడెప్పుడు డాక్టరయేట్టు?

చెప్పొద్దూ, నాకు ఒళ్ళు మండింది. తండ్రి లక్షలు, లక్షలు కూడబెట్టి, వేలు వేలు పంపిస్తూంటే చదువుండా అడ్డ గాడిదలా తిరుగుతా నంటాడు. వీడు



ఖర్చు పెట్టే డబ్బుతో పదిమంది మెడిసిన్ హాయిగా చదివేవాళ్ళు. 'ఓహో! ఎంతసేపు మూడ్ పోకుండా! రాత్రి ఎక్కడో కంబైన్డ్ స్టడీస్ వెంగబెట్టా రుకొంటావు!' అన్నాను హేళనగా.

రాంబాబు నవ్వాడు. నోరు చెవుల దాకా పోయింది. మతి పోగొట్టుకుపోయింది, పాపం! "హా హా! అలా అంటేనే నువ్వెవరు కొంటావని తెలుసు. 'బాబీ' ముప్పై... ముప్పై మూడోసారి చూశాను. హాహా!" ఇకిలించాడు.

నేను పళ్ళు పటపటమని కొరికి, "ఈ విషయంలో కూడా నీ జ్ఞాపకశక్తి పనిచెయ్యడం లేదు. ముప్పై నాలుగో సారి నువ్వు, బాబీ చూడడం" అంటూ షేవ్ చేసుకోవడం మొదలెట్టాను. అది ముగించి బాత్‌రూమ్ కెళ్ళి కాలకృత్యాలు, స్నానం అన్నీ ముగించుకొని వచ్చాను.

రాంబాబు ఇంకా లేవలేదు. నన్ను చూసి, "ఏయ్, నామూ! అర్జంటుగా నీకో విషయం చెప్పాల్రా" అన్నాడు.

నేను టై సర్దుకొంటూ, "రాధ నీ వెన్నెముక విరిచిందా — మంచం మీంచి లేవకుండా ఉన్నావు?" అన్నాను.

రాధకు మొన్న పదవసారి ప్రేమలేఖ వ్రాశాడు. అసలు మెడికల్ కాలేజీలో అతని ప్రేమలేఖలు అందుకోని ఆడపిల్లలే లేరు. ఏభై అయిదేళ్ళ గైనకాలజీ ప్రొఫెసర్ మిసెస్ డేవిడ్‌కి కూడా రాంబాబు 'మీ రీ వయసులో కూడా సెక్సీగా ఉన్నా' రంటూ ప్రేమలేఖ వ్రాశాడు. పాపం, ఆవిడ సిగ్గుపడి రాంబాబు మొహం చూడలేక మరోచోటికి ట్రాన్స్‌ఫర్ చేయించుకొంది. రాంబాబు నాన్నగారికి మినిష్టర్లు బంధువులుగా ఉండబట్టి మెడికల్ కాలేజీలో ఉండగలుగుతున్నాడు.

రాంబాబు నా వేపు బాధగా చూశాడు. "రాధ గురించి మాట్లాడొద్దురా. పదివేలమంది పిచ్చి డాక్టర్లు, అదే పిచ్చాసుపత్రి డాక్టర్లు కూడా నన్ను మామూలు మనిషిని చెయ్యలేరంది. నా తలను శరీరం నుంచి వేరుచేసి, ఆ తలను పసిఫిక్ మహాసముద్రంలో పారెయ్యాలంది. ఒరేయ్, రాధ దూరమకొన్నా, దెయ్యంరా. రాక్షసి" అన్నాడు కసిగా.

నేను నవ్వాపుకొంటూ, "సరేరా. ఏమో చెప్పాలన్నావు, చెప్పు ఏడు" అన్నాను.

రాంబాబు అన్నాడు: "నువ్వురా, నేను చివరికి నీకు కూడా చులకనయ్యాను. ఇక నా బ్రతుకెందుకు? సరే, చెబుతాను. నిన్న రాత్రి 'బాబీ' కెళ్ళానన్నానుగా? నా పక్కన నంబరు ప్రకారం ఓ అందమైన అమ్మాయి కూర్చుంది. రతీదేవి అని పేరు పెట్టుకొన్నాను. నోరు తెరుచుకొని, రెప్ప వాల్చక ఆ సౌందర్యాన్నాస్వాదించ సాగాను. ఉన్నట్టుండి ఆమె నా వేపు తిరిగి, 'మీ నోట్లోంచి నీరు కారుతోంది, మా అల్సేషియన్ కుక్క నోట్లోంచి కారినట్టు. తుడుచుకోండి. అసహ్యంగా ఉంది' అంటూ గిరుక్కున మొహం తిప్పుకొంది. నేను నోరుమూసుకొని కంగారుగా చూశాను, ఎవరైనా గమనిస్తున్నారేమోనని. ఎవరూ చూడటం లేదు. నా ఎడం పక్కన సరిగ్గా చూసేసరికి బామ్మ... ఒరే, బామ్మలు కూడా 'బాబీ' చూస్తున్నార్రా ... నన్ను చూసి బోసి నవ్వు నవ్వి, 'నీ పెళ్ళామా, బాబూ? చిదిమి దీపం పెట్టవచ్చు అమ్మాయిని' అంది గట్టిగా.

కాదనబోయి అంత మంచి మాటను కాదనలేక అవునన్నాను.

రతీదేవి నా వేపు గుర్రుగా చూసి ఏదో అనబోయి, సినిమాలో అనవసరంగా రసాభాస ఎందుకని ఊరుకొందను కొంటాను. రతీదేవి కళ్ళు క్రోధంతో ఎర్రకలువ లయ్యాయి. పెదవులు సెమ గాలిలో చిగురుటాకుల్లా వణికాయి. ముక్కు రైలింజన్‌లా ఆవిరి గక్కసాగింది. కోపం కూడా ఆమెలో వింత అందాన్ని ఇచ్చిందిరా" అంటూ పరవశంగా కళ్ళు మూసుకున్నాడు.

"బామ్మకా?" అన్నాను పరధ్యానంగా.

"కాదురా, వెధవా, రతీదేవికి. సినిమా అయిపోయింది. నేను రతీదేవి అడుగుజాడల్లో నడిచి, ఆమె దగ్గర చేరి 'నేను ఫలానా మెడికల్ కాలేజీ నుంచి విముక్తి పొందిన రాంకుమారుణ్ని. నా హృదయ సామ్రాజ్య రాజ్ఞీ, నీవు నివసించే రాజధానివు విలాసము వివరముగ చెప్పుము. రేపే మా ఇంటికి విచ్చేసి నీ పాదారవిందములను ప్రేమపుష్పాలతో పూజిస్తాను' అన్నాను నా కవిత్వపు ధాటికి నేనే విస్తుపోతూ. కానీ, ఆ రతీదేవి హృదయం బండరాయి; నా మన్మథమైన భావాలకు కరిగిపోయే వెన్నముద్ద కాదు. నావేపు తీవ్రంగా చూస్తూ, 'హుం! రేపీపాటికి నువ్వు బ్రతికి ఉంటే కదా, నా పాదపూజ చెయ్యడానికి! నా భర్త సివిల్ ఇంజనీరేకాదు, స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్!' అంటూ ద్రౌపదిలా ఆ భీముడికి విషయం చెప్పడానికికాబోలు విసవిసగా వెళ్ళింది. నేను మన రూంలో పడ్డాను. పేరకపోయి ఈ మెడికల్ కాలేజీలో చదువుతున్నట్టు చెప్పాన్రా. ఈ వేళ ఆ భీముడు రావడం తథ్యం. ఈ కీచకుడు చావడం ఖాయం" అంటూ ముగించాడు.

నేను నోరు విప్పి హాయిగా నవ్వాను.

రాంబాబు సహించలేకపోయాడు. 'రేయ్, నీ పాలబుగ్గలమీంచి కన్నీళ్ళు ధారగా కారబోయే ఈ సమయంలో టూత్‌పేస్ట్ అడ్వర్టయిజ్‌మెంటు నవ్వు నవ్వుతావ్రా? నీకు హృదయం ఉందా? నేను చచ్చిపోతే నీకేం బాధ ఉండదా?" అన్నాడు — కోపం, బాధ మిళితం చేస్తూ.

నే నన్నాను: "నువ్వు చస్తే తిరుపతి వెంకటేశ్వరుడికి పంద కొబ్బరి

కాయలు స్వయంగా కోడతాడట. నువ్వూ, నీ వలన వచ్చే కంప్లెయింట్సూ ప్రిన్సిపల్‌ని సగం పిచ్చివాణ్ణి చేస్తున్నాయి. ఉన్నట్లుండి లేచి జుట్టు పీక్కుంటూ 'ఆ రాంబాబుగాణ్ణి హత్య చెయ్యగలిగే ధీరుడే లేడా ఈ ప్రపంచంలో?' అని అరుస్తాడట ఆర్నెల్లుగా. అది సరేగానీ, నీకేం భయం లేదురా. నీ ఫొటో ఏం ఆ రతీ ద్రౌపతి తియ్యలేదుగా" అంటున్న నేను సంజయ్ రావడం చూసి, "రేయ్, సంజయ్! రాంబాబు మళ్ళీ అడుసులో పడ్డాడురా" అన్నానునవ్వుతూ.

సంజయ్ సీరియస్‌గా నా వేపు చూసి, "ఈ సారి అడుసులో పడడం కాదు, పైలోకానికి చేరుకుంటాడు. రాంబాబు కోసం వస్తాదులా కండలు తిరిగిన ఓ వ్యక్తి వచ్చి ఉన్నాడు. లౌంజ్‌లో ఉన్నాడు. చేతులను ఒకే నలుపుతున్నాడు. ఎలా అన్నా రాంబాబుగాణ్ణి రక్షించాలిరా మనం" అన్నాడు.

అంతలో పది మంది గుమిగూడారు. కాసేపటికి వందమం దయ్యారు. అందరూ రాంబాబుని కాపాడ అన్నారు. రాంబాబంటే మెడికల్ కాలేజీ బాయిస్ అందరికీ చాలా ముద్దు. గారాబు బిడ్డను చూసినట్లు చూస్తారు. చాకలెట్టిచ్చి ముద్దు పెట్టుకోవాలన్నట్లు చూపులు సారిస్తారు. అందరూ నేను డిప్లొమాట్‌లా పాలిష్డ్‌గా ఉంటానని నన్ను ఆ భీముడికి నచ్చచెప్ప మన్నారు. నా వెనకాలే ఒకడు వచ్చి పరిస్థితి విషమించి నట్టు తెలిస్తే కొతియూసు యుద్ధానికి రెడీ చేస్తాడు. ప్లేట్సూ, గ్లాసులూ, సోడాబుడ్లూ మొదలైన ఆయుధాలతో రెడీగా ఉంటారన్న మాట. ఎంత భీముడైనా ఏమాత్రం, ఈ విద్యార్థి మహా సముద్రాన్ని ఎదుర్కోగలడా? సంజయ్ గాడు రాంబాబుకి "ఏడుకుమ్మా" అని చెబుతూ పూవన్నీ పట్టడం ఓరకంటితో చూసి, ఆ దృశ్యాన్ని మరిక చూడలేక వడివడిగా లౌంజ్ వేపు దారి తీశాను. ఉంగా, ఉంగా అన్న ఏడుపు హీనంగా వినిపిస్తోంది నా గదిలోంచి. చెవులు పరాసుకుంటూ, సోఫాలో కూర్చున్న వ్యక్తిని చూశాను.

భీముడు చేతులను మరింత నలుపు కొంటూ నన్ను చూస్తూ, "ఆ అప్రెషియస్ పుర్వు ఎక్కడ?" అని గర్జించాడు.

నేను మొదట కొంచెం వణికినా, ధైర్యాన్ని కూడగట్టుకొంటూ, "క్షమించండి, మీ రనే దేమిటో నా కర్థంకావడం లేదు" అన్నాను, హుందాగా అతనివేపు చూస్తూ.

అతను పళ్ళు కొరికాడు. "అదే— నిన్న సినిమాలో నా భార్యతో వెధవ వాగుళ్ళు వాగిన వాగుడుకాయ వెంటనే కావాలి. అతని మొహం లక్ష మందిలో కూడా నేను గుర్తు పట్ట గలను. మీరు వాణ్ణి దాచి లాభం లేదు. నా భార్య వివరంగా చెప్పింది. అతని చూపుల కళ్ళు, మూడు వంకర్లు తిరిగిన ముక్కు, చెవులదాకా సాగిన నోరు — కమాన్. నేను ఒక్కొక్క రూమ్‌కూ వచ్చి పరీక్ష చేస్తాను. స్టూడెంట్లందరూ కలిసి నన్ను ఎదిరిద్దామని చూస్తున్నారేమో? అదిగో చూడు, లారీలో నేను తెచ్చిన మనుషులని, నా శిష్యులని" అంటూ చూపాడు రోడ్డువైపు.

నా కళ్ళు తిరిగాయి. పదిమంది కండలు తిరిగిన వస్తాదుగాళ్ళు. 'గుడ్ గాడ్!' అనుకొంటూ, "మిస్టర్, తాము ఇంకా శిష్యులని చెరదియ్యకండి. మా డాక్టర్ల భవిష్యత్తును అంధకారమయం చేయకండి. అందరూ ఆరోగ్యవంతులైతే డాక్టర్లు రోగులవుతారు సంపాదనా, తిండీ లేక. మా నోళ్ళు కొట్టకండి" అంటూ ప్రతిమాలుకొని, "పదండి, మాస్టారూ, ఒక్కొక్క రూమూ తనిఖీ చేద్దురు గాని" అంటూ బయలుదేరాము, రాంబాబు భారం భగవంతుడి మీద వేసి.

మొదట పిచ్చిమొహం హనుమంతు గది కెళ్ళాము. దిండ్లన్నీ కింద వేసి, లావు పుస్తకాలను దిండుగా పెట్టుకొని సిగరెట్టు తాగుతున్నాడు. మా రాకను గమనించి, "హాయ్!" అన్నాడు గానీ, లేవలేదు. రూమూ, బాత్‌రూమ్ అంతా చూసి బయటకు వచ్చి, "ఈ రూమ్ లాకేది?" అని అడిగాడు భీముడు ఎంటు కన్నాను.

"మరొక గది చూడడానికి పోయి నప్పుడు ఆ అప్రెషియస్ గాడు ఇందులో దూరుకోవచ్చు. లాకేది?" గర్జించాడు.

నేను లోపలికెళ్ళి టేబిల్ మీద ఉన్న లాక్ అండ్ కీ భీముడి చేతి కిచ్చాను. మేము తాళంవేస్తుంటే హనుమంతు— "టిఫిన్ కిటికీలోంచి పారెయ్యండి" అని చెప్పి, "ఏక్ కమరేమె బంద్‌హో" అంటూ బొంగురు గొంతుతో వికారంగా పాడసాగాడు.

పక్షి గంతుల పార్థు గది కెళ్ళాం. వంద చోట్ల చినిగిన మురికి బనియన్, ఆరు చోట్ల చినిగిన పాంటు ధరించి పగిలిన అద్దంలో చూసుకొంటూ, విరిగిన దువ్వెనతో నిగనిగలాడే బారెడు జుట్టుని దువ్వుకొంటున్నాడు.

నన్ను చూసి, "రేయ్, నీ దగ్గర పెన్న దువ్వెన ఉందా?" అని అడిగాడు.

భీముడు వాడి వక్క జాలిగా చూసి (భీముడికి కూడా జాలిలాంటి భావాలు ఉంటాయిగా!) జేబులోంచి రూపాయి తీసి, "ఏమన్నా కొనుక్కో తిను, జుట్టు క్రాప్. మా ఇంటికి రా. నా పాత గుడ్డ లిస్తాను. పెన్న దువ్వెనకూడా" అంటూ అంతా చూసి నా రూము కొచ్చారు.

రాంబాబు మంచం మీద పాలసీసా చూసి, "ఇది మెటర్నిటీ వార్డా, మెడికల్ కాలేజీ హాస్టలా?" అని నన్నడిగాడు.

నేను చెప్పాను — "గ్లాసులో పాలు తాగడం బోరనిపిస్తే పాలసీసాల్లో తాగుతాం" అని.

భీము డన్నాడు — "నా తమ్ముడు నెక్స్ట్ ఇయర్ ఇక్కడ చేరాలంటున్నాడు. వాణ్ణి చంపనన్నా చంపుతానుగానీ, ఇక్కడ చేరనివ్వను" అని. అన్ని రూములూ, కిచెనూ—అన్నీ తనిఖీ చేశాం. రాంబాబు కనిపించలేదు. భీముడు కోపంగా గేటు వేపు నడిచాడు. గేటు దగ్గరున్న రావి చెట్టు కింద ఓ కాషాయ గుడ్డం సన్యాసి అటువేపు తిరిగి ధ్యానం చేసుకుంటున్నాడు. భీముడు కూడా అతణ్ణే చూశాడు. నా వేపు తిరిగి "మిస్టర్, నీ పేరేమిటోగానీ, నాకు చాలా సాయం చేశావు; ఫలితం ఎలా ఉన్నా థాంక్స్. ఆ డాగ్ బ్రతికిపోయాడు. వాడి అంతు చూసేందుకే ఊళ్ళో ఉండ లేక. నన్ను ఢిల్లీ ట్రాన్స్‌ఫర్ చేసే స్తున్నారు" అన్నాడు విచారంగా.

"చాలా దురదృష్టం!" ఒప్పుకొన్నాను.

జీప్‌లో వెళ్ళిపోయాడు భీముడు. వెనకాలే లారీలో వస్తాదులూ వెళ్ళి పోయారు. నేను వెనక్కు తిరిగాను. కాషాయ గుడ్డల సన్యాసి నా వేపు వడివడిగా వస్తున్నాడు. వాడు రాంబాబు. ★



వెలయేటి బాట

ఫోటో— ఎస్. ఎన్. రావు ( మద్రాసు )